హెచ్చరిక

ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ చదువుతున్నారు. ఈ కథలు పెద్దలకు మాత్రమే ప్రత్యేకించి రాయిస్తున్నవి. సకుటుంబంగా చదువుకునే ఆంధ్రభూమిలో పర్సనల్‌గా చదువుకునే కథ సెంటర్ సెన్సేషన్. (పిల్లలు చదవకూడదని అనుకుంటే) మీరు మాత్రమే చదువుకుని

# సెంటర్ సెన్సేషన్

చిన్నవాళ్ళు చదవకుండా జాగ్రత్తపడేందుకు ఒక సౌకర్యం కూడా వుంది. సెంటర్ సెన్సేషన్ కేవలం 'అడల్ట్ స్టోరీ' అనుకున్నవాళ్ళు ఈ కథ నాలుగు పేజీలు 'ఛక్'మని లాగేస్తే పుస్తకంనుంచి వేరై పోతాయి.

ఈ పేజీలని మీరు మంచి మూడ్‌లో వున్నప్పుడు మళ్ళీ చదువుకోడానికి అనుకూలంగా ఇంచక్కగా సెంటర్ సెన్సేషన్ కలెక్షన్‌గా ఫైల్ చేసుకోవచ్చు.

గంటి రమాదేవి

## కామిని

డొంకబావి క్రాస్‌రోడ్స్ దగ్గర అప్పుడప్పుడు మనుషులుండడం వింతేంకాదు. కాని ఒక ఆడపిల్ల నిలబడి వుండడం చిత్రం! అందులో లేతగులాబిలాటి అందమైన ఆడపిల్ల. ఫస్ట్‌షో సినిమా వదిలి అరగంట దాటిపోయింది.

ఆ రాత్రిలో డొంకబావి క్రాస్‌రోడ్స్‌లో యవ్వనంలో వున్న ఒక అమ్మాయి ఉండటం చిత్రాతి చిత్రం!

ఉరకలేస్తున్న మనసు, కదం తొక్కుతున్న వయసు వున్న వినోద్ అందమైన ఆ అమ్మాయితో పరిచయం పెంచుకోవాలనుకోవడం చిత్రాతి చిత్రం కానేకాదు.

జేబులో యాభైవేల రూపాయలు... డొంక బావి వెళ్ళి నాయుడికిచ్చి రా! రేపురా! రాత్రికి రాకు దొంగలుంటారు' అని తండ్రి చెప్పినప్పుడు ముందు కోపం వచ్చి తర్వాత నవ్వు వచ్చింది.

వచ్చేటప్పుడు ఉన్న దొంగలు వెళ్ళేటప్పుడు వుండరా!

లూనా ఆపి, ఆ అమ్మాయి వంక చూసి అన్నాడు వినోద్—

"డొంకబావి దారి ఇదేనాండీ?

ఆ అమ్మాయి ముఖంలో చిన్న వెలుగురేఖ...

"అవును మీరు వెళ్ళాలా?..."

"అందుకేగదండీ ఈ ప్రయాణం..."

"బస్సు తప్పిపోయింది... ఏ బండైనా దొరుకుతుందేమోనని...

"ఈ రాత్రి బండ్లేముంటాయి... మీరు వచ్చేటట్లయితే రండి... నాకు దారి కొత్త మీరు దారి చూపించవచ్చు..."

ఆ అమ్మాయి తటపటాయింపుచూసి అన్నాడు.

"నాకు దారి చూపించరా?" దారి అన్న పదాన్ని వత్తిపలుకుతూ... కొంటెగా అన్నాడు.

లూనా కొంచెం ముందుకు నడిపి ఆపాడు వినోద్. ఆమె అతని వెనుకే కూర్చుంది.

మొగలిపూల వాసన గుప్పుమంది. వెనక్కు తిరిగి చూశాడు వినోద్. అర్ధక్షణంలో వదోవంతు టైములో...

వెన్నెల పూర్తిగా స్వచ్ఛంగా, ఉమ్మెత్తపువ్వులా విరగబూస్తోంది. అంతకన్నా స్వచ్ఛమైన మేనిఛాయ, చిలకాకుపచ్చ ఓడీలో, ఎర్రటి బ్లౌజ్‌లో రంగు మారుతూ వింతగా శోభగా, రాగస్ఫోరకంగా వుంది ఆమె.

నల్లటి వెడల్పైన కళ్ళు తిప్పి అంది ఆ అమ్మాయి.

"ముందు చూసి నడపండి... ఇది 'డొంకబావి' రోడ్డు. ఏమాత్రం అజాగ్రత్తగా వున్నా పిల్లకాలువలో పడతారు..."

వినోద్ గబుక్కున తలతిప్పి

డు... కొంతసేపే... శరీరంలో ఏదో మార్పు.

జేబులనిండా నోట్లకట్టలు... బిగుతుగా వున్న పేంటు జేబులు ఆ మార్పుకు పట్టుకోలేకపోతున్నాయి.

"పిల్ల' కాలువలో పడ్డాను" అన్నాడు.

"ఏ పిల్ల కాలువలో" ఫక్కున నవ్వి అంది ఆమె. సరాసరి ఆ మాట రావడంతో దానిలో అంతరార్థం తెలిసి ఆమె చనువుకు ముందు ఆశ్చర్యపోయి, ఆనందపడ్డాడు తర్వాత.

"పిల్ల వుంది. కాలువలో పడనిస్తుందో లేదో"

"ప్రయత్నించండి... ఫలితం వుండొచ్చు..."

రోడ్డు అతుకుల బొంతలా, గతుకుల సంతలా వుంది. లూనా ఎగిరెగిరి పడుతోంది.

"మీ పేరేంటి?" మాటమారుస్తూ అన్నాడు.

"ఆలేకా..."

"ఆలేఖ్యా"


"కాదు... ఆలేకా..."

ఆమె మాట పూర్తికాలేదు. లూనా ఒక పెద్దరాయిమీదకు ఎక్కి ఇంతెత్తు ఎగిరింది.

వినోద్ గట్టిగా గాలిని పట్టుకున్నాడు. మరుక్షణం లూనా వెనుక చక్రం గిర్రున తిరుగుతూ వినోద్ కాలిదగ్గరగా కనపడింది. వెధవ లూనా అని తిట్టుకున్నాడు.

మరుక్షణం తనున్న పరిస్థితి చూసుకున్నాడు.

ఆలేకా వినోద్ క్రింద వుంది.



**ఆంధ్రభూమి సెంటర్ సెన్సేషన్ కథ రెండవ పేజీ చదువుతున్నారు**

చిలకాకుపచ్చరంగు వోణీ లూనా వక్షంలో మెట్టుకుపోయి వుంది.

ఎర్రటి బ్లౌజ్ సాయంకాలపు సూర్యుడిలా కప్పుకుంది. ఒకటి కాదు — రెండు.

పనసతొన రంగులో ఉన్న వాటిని ఒక క్షణం పోల్చుకోలేకపోయాడు. తొడలపైవరకు చెదిరిన పరికిణీ వెనుక ఆకుపచ్చరంగులో కాక కించిత్ వన్నెతగ్గిన పండిన సంపంగి రంగులో ఆమె తొడలు.

ఉప్పెనలా లేచిన ఆవేశం.. అర్ధరాత్రి... ఏకాంతం... బిర్రబిగిసిన నరాలు మనసు మాట వినలేదు. భయం, భయపడి దూరంగా వున్న పంటపొలాల్లోకి పారిపోయినట్టుంది.

అప్పుడున్న స్థితిలో ఒకే ఒక్కటి... జగత్తంతా ఒక్కటై, సర్వమూ ఒకే ఆలోచనలో కేంద్రీకృతమై బుద్ధీ, మనస్సు, శరీరమూ ఒకే అణువై, సూర్యబింబంలాంటి ఆమె శిఖరాల్ని పట్టుకుని నలిపేశాయి

అంతకన్నా ఎర్రనైన పెదాలను పిండేశాయి. దానిమ్మగింజలమీద, తేనెరంగు కాలాఫాహీ ద్రాక్షపళ్ళు పెట్టినట్లు ఆ రెండు పెదాలు కలిశాయి.

ఆలేకా అడ్డుపెట్టలేదు. బెట్టు వెయ్యలేదు. బట్ట సవరించలేదు. ఆ ఆవేశంలో విస్మయం...

ఆలేకా శరీరం నల్లేర్‌మీద నీళ్ళు పడినట్టు ఉడుకుతోంది. వినోద్ శరీరం నీటినుంచి బయటకు తీసిన పాస్పరస్‌లా మండుతోంది.

ప్రకృతి ఇద్దరికీ నేర్పించింది. అడ్డుగా వున్న వలువలు విలువలేకుండా వారి దూరమయ్యాయి.

పచ్చటి పంటపొలాలు, గలగలా పారే పిల్లకాలువ, గతుకుల రోడ్లు, ఎగురుతున్న పక్షుల — అక్కడ బలిష్ఠమైన శరీరం మీద అప్పుడు నలిగే వినోద్ శరీరం, లలితమైన ఆలేకా శరీరాన్ని హింసిస్తోంది. తీయని హింస.

పొగరెక్కిన రెండు కోడెనాగుల నాట్యం. భయంకరమైనా మంజులమైనది. భయంకరమైనా అందమైనది...

వేడెక్కిన ఇనుములాంటి శరీరాలు చల్లబడ్డాయి.

అప్పుడు...

ఆ క్షణమే ఆలోచన — అప్పుడు మాట...

"పొరబాటు జరిగిపోయింది..." నొచ్చుకుంటూ వినోద్.

"పొరబాటుకాదు. ఇది సహజం... గోరువెచ్చని పాలులాగే వయస్సు ఈ టీనేజ్"

షాక్ తిన్నవాడిలా చూశాడు వినోద్.

మెరుపులా మరో ఆలోచన... అనుమానం.

ఈ ఆలేకా ఎవరోకాదు... దారికాచి, డబ్బుదోచే వగలాడి. కన్నెపిల్లలా కులుకుతూ వుంది.

గబుక్కున పేంటుజేబులో డబ్బు చూసుకున్నాడు.

ఇంటాక్ట్... ఏభైవేలు పదిలంగా వున్నాయి.

ఇద్దరూ మరల లూనా ఎక్కారు. మెల్లగా నడుస్తూ వుంది. టైము చూసుకున్నాడు వినోద్... పన్నెండు ఇరవై ఐదు.

ఇంకా రెండు మైళ్ళుంటుంది దొంకబావి తన అంచనా ప్రకారం.

ఆ రెండు మైళ్ళు దాటితే 'ఆలేకా'తో ఆ అనుభవం, ఆ తియ్యని అనుభవం, జన్మలో చవిచూడని ఆ అనుభవం మరలా రాదు.

ఒకవైపు ఆరాటం...

మరోవైపు భయం... ఈమె





రు యాభైవేలు కాజేస్తే,

అయినా ఫర్వాలేదు. 'దాని'కోసం లక్షలిచ్చినా చాలవు.

అనాఘ్రాత పుష్పంలాంటి. రు పిల్ల దొరకదు వజ్ర వైఢూర్యాలిచ్చినా...

మరొక్కసారి...

ఊరు చేరేలోపల మరొక్కసారి...

నరాలు మళ్ళీ మెలిపెడుతున్న తియ్యని బాధ... శరీరం నివురు తొలగించిన నిప్పులా 'మరుక్కు'మంటోంది.

''ఆలేకా... నన్ను గట్టిగా పట్టుకో లేకపోతే పడిపోతావ్'' వినోద్ అన్నాడు.

అతని నడుముచుట్టూ చేయివేసింది ఆలేకా. రెండు ఎలక్ట్రిక్ వైర్లు. ఒకటి పాజిటివ్, రెండవది నెగిటివ్... రెండూ కలిస్తే వచ్చే రియాక్షన్...

జావా ఆగింది!
వినోద్ దిగాడు!!

ఆలేకా దిగింది!!

వినోద్ చెయ్యి అలవాటైనదానిలా ఆలేకాని పొదివి పట్టుకుంది.

''రాళ్ళు గుచ్చుకున్నాయి..'' వెనుక తడుముకుంటూ అంది ఆలేకా...

చుట్టూ చూశాడు వినోద్.

పంట పొలం పక్కన పిల్లకాలువ... ఆ కాలువ వడ్డున కొబ్బరి చాప.

పిల్లకాలువ మీదనుంచి ఎగిరి కు అధికారం ఇచ్చే నిర్భయత్వం ఏర్పడింది. ఆలేకా ఏమీ అనదు అన్న ధైర్యం. పచ్చని ఓణీ, పచ్చని చేనుమీద. దానిమీద నేలపూచిన పువ్వుల్లా బ్లౌజ్.

ఇద్దరూ ఆ చాపమీద వాలారు.

ఇదివరకటి భయంలేదు. అనుమానంలేదు... ఒకసారికే వినోద్

నిగనిగలాడే మొగలిపువ్వులా, నునుపుతో కూడిన నితంబద్వయం. ఎర్రబడ్డ వెన్నెలలో చిత్రంగా మెరుస్తున్నాయి తనివితీరా చూసిన వినోద్ కన్నులు ఎర్ర జీరతో మండుతూ శరీరాన్ని కొలిమిలా చేశాయి.

''ఆలేకా... నీ పేరులాగే నువ్వు చిత్రంగా వున్నావే...''

ఆంధ్రభూమి
సెంటర్ సెన్సేషన్
కథ మూడవ పేజీ
చదువుతున్నారు

''చిత్రం ఏముంది? ఆలేకా అన్నది నా షార్ట్ పేరు''

''పూర్తిపేరు... '' ఉచ్ఛ్వాస నిశ్వాసాలు వేగంగా విడుస్తూ అడిగాడు వినోద్.

''ఆప లేని కామం.... ఆలేకా అన్నది ముందు మూడక్షరాలు.

ఒక్కసారి వినోద్ తాపం దిగిపోయింది.

''ఆపలేని కామమా?'' అడిగాడు.

''అవును...'' నవ్వుతూ అంది ఆలేకా.

ఇప్పుడు నిర్ధారణ అవుతోంది. తను డబ్బు తెస్తున్నట్లు తెలుసుకుని తన వెంటపడింది. చవులుతీర్చి, జేబు బరువు తీరుస్తుంది.

అదే పొజిషన్‌లో వెనక్కు తిరిగి చూశాడు.

ఆలేకా పైన తనకాళ్ళు...

క్రింద ఆమెకాళ్ళు.

వెన్నులో మంచుగడ్డ పెట్టినట్టు వణికిపోయాడు ఆ దృశ్యం చూస్తూనే.

ఆలేకా పాదాలు తిరగబడి వున్నాయి. మెరుపు వేగంతో లేచిన వినోద్ అన్నీ వదలి పారిపోయాడు. ఆలేకా పంటపొలాల్లో కలిసిపోయింది.

–వచ్చేవారం మరో
సెంటర్ సెన్సేషన్

*

*